

keratam.in www.digital.keratam.in

కెరటం

బుధవారం, 01 ఫిబ్రవరి 2023 పేజీలు 08

## మున్సిపాలిటీ అభివృద్ధికి

# కృషి చేస్తా..

**ప్రజా సంక్షేమంలో ప్రభుత్వం రాజీ పడే ప్రసక్తి లేదు**

- వార్డుల్లో సమస్యలను గుర్తించి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి
- దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలు
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- అభివృద్ధి పనులకు శంకుస్థాపన...

**శామ్, జనవరి31(కెరటం ప్రతినిధి)**

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని, వార్డుల్లో సమస్యలను గుర్తించి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, ప్రజా సంక్షేమం విషయంలో ప్రభుత్వం రాజీ పడే ప్రసక్తి లేదని, దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని ఆదర్శనగర్, కోటకట్ట, ఏరియా నందు సుమారు రూ.50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ. డ్రెయిన్ల నిర్మాణ పనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలవుతున్నాయని కొనియాడారు. సంక్షేమ పథకాల అమలులో మన రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారింది అన్నారు. పట్టణంలోని అన్ని వార్డులలో సమస్యలను గుర్తించి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆయన కోరారు. పట్టణంలో మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు పచ్చదనాన్ని పెంపొందించాలనే దృఢ సంకల్పంతో పట్టణ ప్రగతి, హరితహారం కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజా సంక్షేమం విషయంలో ప్రభుత్వం రాజీ పడే ప్రసక్తి లేదన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తి వంచన లేకుండా పని చేస్తున్నామని ఆయన అన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఇండ్లకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. పట్టణంలో ఆహ్లాదాన్ని పెంచే మినీ పార్కులను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. పట్టణాన్ని మరింత సుందరీకరణ పట్టణంగా తీర్చిదిద్దుకుని భావిత రాలకు అద్భుతమైన పట్టణాన్ని అందించడం సాధ్యమవుతుంది అన్నారు. పట్టణంలో పారిశుద్ధ్య నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్టు ఆయన తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్, అమ్మ ఒడి, కెసిఆర్ కిట్టు, దళిత బంధు, అద్భుతమైన సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత తెలంగాణ రాష్ట్రానికే దక్కుతుంది అన్నారు. ముఖ్యంగా మున్సిపాలిటీ లోగు గ్రామపం చాయతీ అభివృద్ధి చెందాలని సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ అహర్నిశలు కష్టపడు తున్నారు అన్నారు. మంత్రి కేటీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలోని మున్సిపాలిటీలను అభివృద్ధి ధ్యేయంగా పనిచేయడం జరుగు తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





ట్రేడ్ లైసెన్స్ పేరుతో చేస్తున్న

## దోపిడీ సరికాదు

**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

**శామ్, జనవరి31(కెరటం ప్రతినిధి)**

ట్రేడ్ లైసెన్స్ పేరుతో మున్సిపల్ సిబ్బంది అడ్డగోలుగా చేస్తున్న వసూలు సరైంది కాదని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి వ్యాపారస్తులను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల కాలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా వ్యాపారస్తులను భయ భ్రాంతులకు గురిచేస్తూ ట్రేడ్ లైసెన్స్ పేరుతో నోటీసులు ఇస్తున్నారని గతంలో చిన్న షాపులకు 600 పెద్ద షాపులకు 1200 వసూలు చేసేవారని కానీ ఇప్పుడు 3000 పైగా కట్టాలని అందులో ప్రతీ షాప్ కు హరితనిధి క్రింద సంవత్సరానికి 100 కట్టాలనడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. గతంలో కట్టిన వారికి కూడా కట్టలేదని నోటీసులు జారీ చేశారని మా దృష్టికి వచ్చిందని తెలిపారు. మున్సిపాలిటీ లో టెండర్లు పాడుకొని లక్షల రూపాయల నిధులు ఎగ్గొట్టిన వారిని వదిలేసి చిరు వ్యాపారులను వేధించడం సరైంది కాదని ఈ పద్ధతి మార్చుకోవాలని, లేని యెడల భవిష్యత్తులో వ్యాపారులతో కలిసి మున్సి పల్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాయి, చెనిగారపు నిరంజన్ కుమార్, అల్లకొండ శరత్, కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్, పత్తి మహేష్, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.




13.78 లక్షల టన్నులు

## జనవరిలో ఉత్పత్తి

- కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేశ్
- 2022-23 జనవరి నెల వరకు ఉత్పత్తి, పని తీరు పై పత్రికా ప్రకటన

## నిబద్ధత కలిగిన అధికారి ఎస్.చంద్రశేఖర్

- మిగిలిన శేష జీవితం ఆనందంగా గడపాలి
- సర్వీసు కాలమంతా అందరితో కలిసి మెలిసి పనిచేసిన డైరెక్టర్ (ఓపి అండ్ పా)
- 39 సంవత్సరాల సర్వీసు ఎంతో నిబద్ధతతో విధులు
- సింగరేణి ఎస్సి, ఎస్టి వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ అంతోటి నాగేశ్వరరావు
- సింగరేణి ఎస్సి, ఎస్టి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం



# జనవరిలో 13.78 లక్షల టన్నులు ఉత్పత్తి

- కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేశ్
- 2022-23 జనవరి నెల వరకు ఉత్పత్తి, పని తీరు పై పత్రికా ప్రకటన




**శామ్, జనవరి31(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం జి.ఎం. ఆఫీసు నందు గల కాన్ఫరెన్స్ హాల్ నందు మంగళవారం ప్రెస్ మీట్ జరిగినది. దీనికి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేశ్, కొత్తగూడెం ఏరియా పత్రికా ప్రతినిధులు హాజరు అయినారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ జక్కం రమేశ్ మాట్లాడుతూ.... 2022-2023 ఆర్థిక సంవత్సరం జనవరి నెల కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించబడినది 13.71 లక్షల టన్నుల ఉత్పత్తి లక్షానికి గాను 13.78 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 101శాతం ఉత్పత్తి సాధించడం జరిగినదన్నారు. అలాగే జేవిఆర్ఓసికి నిర్ధారించిన జనవరి లక్ష్యాన్ని అధిగమించి 127శాతంతో 11.91 లక్షల టన్నులు ఉత్పత్తి చేయడం జరిగినదని తెలిపారు. అలాగే కొత్తగూడెం ఏరియా 2022-23 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి జనవరి వరకు 113.13 లక్షల టన్నులకు గాను 101.51 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 90శాతం ఉత్పత్తి సాధించామని తెలిపినారు. రోడ్డు, రైల్ ద్వారా జనవరి నెల కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించబడినది 13.71 లక్షల టన్నుల ఉత్పత్తి లక్షానికి గాను 14.78 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 108శాతం ఉత్పత్తి సాధించామన్నారు. కొత్తగూడెం ఏరియా 2022-23 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి జనవరి వరకు 113.13 లక్షల టన్నులకు గాను 107.34 లక్షల టన్నులు బొగ్గు రవాణా జరిగినది అని కొత్తగూడెం ఏరియా జిఎం జక్కం రమేశ్ పత్రిక ప్రకటనలో భాగంగా తెలియజేసారు. ఈ జనవరి నెల 20.01.2023న అత్యధికంగా 13 రేకులు రవాణా చేయడం జరిగిందని, కొత్తగూడెం చరిత్ర లోనే జనవరి నెలలో 322 రేకులు రవాణా చేసి అంతకు ముందు నెలకొల్పిన 300 రేకులు (డిసెంబర్ నెల) రికార్డును బ్రద్దలు చేయడం జరిగిందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఏరియా జిఎం జక్కం రమేశ్‌తో పాటు, ఎస్ఓటు జిఎం ఆర్.నారాయణ రావు, ఏజెంట్ బూర రవీందర్, ఏజిఎం (సివిల్) సూర్యనారాయణ, డి.జి.ఎం.(పర్సనల్) సామూయెల్ సుధాకర్, డి.జి.ఎం. (ఎఫ్. అండ్ ఏ) రాజశేఖర్, డి.జి.ఎం(ఐ.ఈ) యోహాన్, సీనియర్ సెక్యూరిటి ఆఫీసర్ రమనా రెడ్డి, సీనియర్ పి.ఓ.లు మజ్జి మురళి, జి.సుధాకర్, కొత్తగూడెం ఏరియా పత్రికా ప్రతినిధులు పాల్గొన్నారు.




# నిబద్ధత కలిగిన అధికారి ఎస్.చంద్రశేఖర్

- మిగిలిన శేష జీవితం ఆనందంగా గడపాలి
- సర్వీసు కాలమంతా అందరితో కలిసి మెలిసి పనిచేసిన డైరెక్టర్ (ఓపి అండ్ పా)
- 39 సంవత్సరాల సర్వీసు ఎంతో నిబద్ధతతో విధులు
- సింగరేణి ఎస్‌సి, ఎస్‌టి వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ అంతోటి నాగేశ్వరరావు
- సింగరేణి ఎస్‌సి, ఎస్‌టి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం



**శామ్, జనవరి31(కెరటం ప్రతినిధి)**

సింగరేణి సంస్థలో సుమారు 39 సంవత్సరాల పాటు పని చేసి డైరెక్టర్ ఓపి అండ్ గా అలాగే వివిధ ఏరియాలలో వివిధ హోదాలలో పని చేసి పదవి విరమణ గావిస్తున్న ఎస్.చంద్రశేఖర్‌ని సింగరేణి ఎస్‌సి, ఎస్‌టి వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ అంతోటి నాగేశ్వరరావు ఆధ్వ ర్యంలో ఘనంగా వీడ్కోలు సన్మానం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా డైరెక్టర్ ఈ అండ్ ఎం డి.సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్‌సి, ఎస్‌టి వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ అంతోటి నాగేశ్వరరావు ఆధ్వర్యం లో 40కేజీల గజమాల, పూల కిరీటంతో సన్మా నించి, బుద్ధుని విగ్రహంతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లా డుతూ... ఎస్.చంద్రశేఖర్ తన 39 సంవత్సరాల సర్వీసు వివిధ ఏరియాలలో వివిధ హోదాలలో ఎంతో నిబద్ధతతో విధులు నిర్వహిం చారని కొనియా డారు. అదే విధంగా తన సర్వీసు కాలమంతా అందరితో మృదు స్వభావంతో కలిసి మెలిసి పని చేస్తూ సౌమ్యుడిగా పేరు తెచ్చు కుని, అందరి మన్ననలు పొందారని పేర్కొన్నారు. వారి శేష జీవితం, పిల్ల పాపలతో సుఖ సంతో షాలతో, ఆరోగ్యంగా గడపాలని అని కోరుకున్నారు. ఎస్.చంద్రశేఖర్ మాట్లాడుతూ... తనకు ఇంత ఘనంగా సన్మానించిన ఎస్‌సి, ఎస్‌టి వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ అంతోటి నాగేశ్వ రరావు, వారి బృందానికి కృతజ్ఞతలు తెలియ జేస్తూ, తనకు సహకరించిన అందరూ అధికా రులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిఎం పర్సనల్ ఐఆర్‌పిఎం ఆనంద రావు, జిఎం పర్సనల్ వెల్ఫేర్ కె.బసవయ్య, ఎస్ఓ టు డైరెక్టర్ వెంకటేశ్వర్లు, జిఎం ఓసిపి శ్రీ వైజికే మూర్తి, సిఎంఓ బివి రావు, జిఎం ట్రాన్స్ పోర్ట్ ఎన్.దామోదర్ రావు, ఏజిఎం ఐఈ గోనె శ్రీకాంత్, కనకయ్య, ఎస్‌సి,ఎస్‌టి లైసన్ ఆఫీసర్లు మాల కొండయ్య, కె.చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్‌లు మోరే రమేష్ కుమార్, ఈ.వెంకటేశ్వర్లు, అసోసి యేషన్ సభ్యులు అంకుస్, జిమ్మిడి మల్లేష్, విజేం దర్, సాయికృష్ణ, కేఎం విక్టర్, గణేశ్, శ్రీహరి, సు మన్, అసోసియేషన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






# కలెక్టర్ సార్ రుణం తీర్చుకుంటాం

- దంతేలబోరా ఎస్సీ కాలనీ సర్పంచ్ గద్దల రమేష్
- గ్రామంలో సిసి రోడ్లు పనులు ప్రారంభం

**శామ్, జనవరి31(కెరటం ప్రతినిధి)**

పాల్వంచ మండలం దంతేలబోరా ఎస్సీ కాలనీ గ్రామపంచాయతీలో మంగళవారం సర్పంచ్ గద్దల రమేష్ సిసి రోడ్లు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గద్దల రమేష్ మాట్లాడుతూ దంతేలబోరా ఎస్సీ కాలనీ గ్రామపంచాయతీకి జిల్లా కలెక్టర్ ప్రత్యేక నిధుల నుండి మంజూరైన సిసి రోడ్డు పనులను ప్రారంభించామని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా సిసి రోడ్ లేక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ కు విన్నవించగా గ్రామ సమస్యను స్పందించి వెంటనే ప్రత్యేక నిధులను ఏర్పాటు చేసినారు. తమ గ్రామానికి ప్రత్యేక నిధులు మంజూరు చేసి ప్రజల సమస్యకు పరిష్కారానికి కృషిచేసిన కలెక్టర్‌కు సర్పంచ్ గద్దల రమేష్‌తో పాటు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అచ్చు, వీఆర్ఏ శ్రీను, జేతియా, ఉపసర్పంచ్ వెంకట నరసమ్మ, కో ఆప్షన్ సభ్యులు చిన్న, ముత్యం శ్రీను, వెంకటేశ్వర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.







# ఎల్టా జిల్లా కమిటీ ఎన్నిక

**అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా షేక్ దస్తగిరి, జి.ఎం ప్రభాకర్ రావు**

**శామ్, జనవరి31(కెరటం ప్రతినిధి)**

ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్టా) భద్రాద్రి కొత్తగూడెం కమిటీ ఎన్నిక మంగళవారం జరిగింది. ఎల్టా కమిటీ జిల్లా అధ్యక్షులుగా షేక్ దస్తగిరి, (జీ హెచ్ఎస్ బాబు క్యాంప్), ప్రధాన కార్యదర్శిగా జి.ఎం. ప్రభాకర్ రావు (హెచ్ఎం సింగరేణి ఉన్నత పాఠశాల కొత్తగూడెం)లను ఎన్నిక చేసినట్లు ఎల్టా రాష్ట్ర అధ్యక్షుడు టి.వెంకటేశ్వర రావు ప్రకటించారు. ఈ కమిటీలో గౌరవ అధ్యక్షులుగా తభితా సంధ్యారాణి, (జీహెచ్ఎస్ చుంచుపల్లీ), రవిప్రతాప్ ( జెడ్పీఎస్ఎస్ ఆనంద ఖని)లతో పాటుగా, ఉపాధ్యక్షులుగా రాంకుమార్, (జెడ్పీహెచ్ఎస్ అన్నపురెడ్డి పల్లి), ఫణి శ్రీ, (జీహెచ్ఎస్ బూర్గంపాడు), శైలజ (జెడ్పీఎస్ఎస్ సులా నగర్), షేక్ మీరా హుస్సేన్ (జెడ్పీఎస్ఎస్ మణుగూరు), కోశాధికారులుగా షేక్ జహంగీర్ షరీఫ్ (జెడ్పీఎస్ఎస్ గరీబ్ పేట), వారణాసి వెంకటేశ్వర రావు (జెడ్పీఎస్ఎస్ పోకల గూడెం), మీడియా కార్యదర్శులుగా బాలు ( ఏహెచ్ఎస్ గంగారాం), సత్యనారాయణ ( జెడ్పీఎస్ఎస్ పాల్వంచ), సంయుక్త కార్యదర్శులుగా రవి, వాణి, తావుర్య, జానకీ దేవీ, రాష్ట్ర కౌన్సిలర్‌లుగా సుధారాణి, కైసరి బేగం, వెంకన్న, సైదులులను ఎన్నిక చేసినట్లు తెలిపారు. జిల్లా విద్యాశాఖాదికారి ఎన్ఎస్ఎస్ ప్రసాద్, ఏయంఓ నాగరాజ శేఖర్‌లు కమిటీని అభినందించారు. ఎల్టా జిల్లా స్థాయి పోటీ పరీక్ష నిర్వహణకు తగు ఉత్తర్వులు జారీ చేయాలని ఎల్టా బాధ్యులు కోరారు.